క్లుప్తంగా

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి ఆహ్వానం



సూర్యాపేటలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో ఈ నెల 20న ముత్యాలమ్మ ఆలయంలో జరిగే విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆదివారం సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నాయకులు, నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడూరి రామకోటి, గడ్డం వెంకన్న, సూరారపు శ్రీనివాస్, శివ, దాసరి హేమంత్, మహేష్, ప్రవీణ్, యుగందర్, సతీష్, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సౌరహోమం, పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, బాలమురళీకృష్ణ, కె.సత్యనారాయణ, మణికంఠ, గిరి, బెలిదె లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే, మోనూపాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే, భక్తులు పాల్గొన్నారు.

జాంబవంత యూత్ క్లబ్ అధ్యక్షుడిగా మల్లికార్జున్



కిషోర్‌తో జాంబవంత యూత్ క్లబ్ సభ్యులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఆదివారం జాంబవంత యూత్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తడకమల్ల మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన మామిడి సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా గ్రామానికి చెందిన రింగు నరహరి ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తాటిపాముల జలేందర్, బింగి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నాగారం : పసునూర్ గ్రామానికి చెందిన పలువురు చెన్నైకి వలస వెళ్లి నివాసం ఉంటున్నారు. ఈ సందర్భంగా వారు చెన్నైలోని సౌకర్‌పేటలో బీఆర్‌ఎస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పులి జంపయ్య, నూతన అధ్యక్షుడిగా చిత్తలూరి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి సింహ, గండ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా తవడబోయిన గణేష్, శాఖపురం మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

అర్వపల్లి : అడివెంల గ్రామంలో ఎమ్మెల్యే సామేల్ సహకారంతో ఆదివారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్, డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి, మండల అధ్యక్షుడు సత్యంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు బొర్ర గిరిబాబు, బోళ్ల నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు మడ్డి పద్మ, కొమ్మనబోయిన వెంకన్న, నాయకులు ఆవుల విక్రమ్, ఎం.ప్రవీణ్, మేడబోయిన యాదయ్య, బోళ్ల వెంకన్న, వీరయ్య, నాగరాజు, యాదయ్య, లింగరాజు, అన్వర్, ఉప్పలయ్య, రాజశేఖర్, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హైమాస్ట్ లైట్ల వద్ద కాంగ్రెస్ నాయకులు

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు





సూర్యాపేట : ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయం వద్దకు బోనాలతో వెళ్తున్న మహిళలు, ఇంద్రవెల్లి ముత్యాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : పట్టణ పరిధిలో తాళ్లగడ్డలోని శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి బారులుదీరారు. బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్, కక్కిరేణి నాగయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పల్స వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, అనంతుల యాదగిరి, బూర బాలసైదులు, చిరువెల్లి శబరి, చనగాని రాంబాబు గౌడ్, నర్సింగ్ నాగరాజు, ఎల్గూరి సైదులు, బొడ్డు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆలయాలు అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆలయాలు అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం తాళ్లగడ్డలోని శ్రీఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, బొడ్డు సాయి కృష్ణ, ఆలేటి మాణిక్యం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : ఎరుకల నాంచారమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

నాంచారమ్మ దీవెనలు అందరిపై ఉండాలి

ఎరుకల నాంచారమ్మ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీతారాంపురంలో ఉన్న శ్రీనాంచారమ్మ ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, దేవాలయ చైర్మన్ కుంభం రాజేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, జావిద్ బేగ్, అన్నమయ్య రాము, మన్యం మల్లేష్ యాదవ్, కోల నాగరాజ్, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో ముత్యాలమ్మ ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారంలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో ముత్యాలమ్మ ఆలయం వద్దకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటిలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ముత్యాలమ్మ ఆశీస్సులతో చల్లగా ఉండాలి

సూర్యాపేట : ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర రామమూర్తి యాదవ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. వీరి వెంట మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, ఫరూఖ్ ఉన్నారు.



సూర్యాపేట : ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ



పెన్‌పహాడ్ : అనంతారంలో బోనాలతో వెళ్తున్న మహిళలు



తుంగతుర్తి : వెంపటిలో బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు



మద్దిరాల : కుక్కడంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

ఇందిరమ్మ ఇళ్ల పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి

చివ్వెంల : అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత వీరన్న నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, వెన్న మధుకర్‌రెడ్డి, ఎండీ జాఫర్, కొణతం అప్పిరెడ్డి, నంద్యాల సోమిరెడ్డి, సమ్మయ్య, రఫీ, దావూద్, తదితరులు పాల్గొన్నారు.

యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సైదులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్

అర్వపల్లి : యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ ఈట సైదులు కోరారు. మద్దిరాల మండలం గోరెంట్ల ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అర్వపల్లిలో ఆదివారం మద్యం, డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యమే ముద్దు అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ మైకుతో ప్రచారం నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ ప్రాణాంతకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐలు రామకోటి, రాములు, పోలీస్ సిబ్బంది రమణ, అశోక్, సతీష్, స్థానికులు దిర్శనపు కృష్ణమూర్తి, ఎల్లంల కొమిరెల్లి, చంద్రశేఖర్, శైలేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఎల్లంల యాదగిరి

తిరుమలగిరి : ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో జరిగే సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ నెల 19న జరిగే మహాసభలకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌డీ.ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.ఫయాజ్, ఇస్లావత్ మనోజ్, రవి, వెంకన్న, శ్రీరాములు, పురుషోత్తం పాల్గొన్నారు.

నూతనకల్ : ఈ నెల 19న హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ మండలం షాపుర్‌నగర్‌లో నిర్వహించే సీపీఐ నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకిక రాజ్యస్థాపన కోసం ప్రభుత్వంపై పోరాడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యానాల వెంకట్‌రెడ్డి, లింగయ్య, రవి పాల్గొన్నారు.

ముగిసిన దండు మైసమ్మ ఆలయ ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ నరసింహ



పూజల్లో పాల్గొన్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్‌లో దండు మైసమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షికోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎస్పీ నరసింహ దండు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఈట కుశలయ్య, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



నెమ్మికల్‌లో దండు మైసమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా బోనాలతో వెళ్తున్న భక్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న మద్దిరాల జెడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మద్దిరాల : మద్దిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–2006 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మేడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరసోములు, బండారి శేఖర్, షేక్ ఇంతియాజ్‌ఖాతూన్, వెంకన్న, అంజయ్య, శ్రీనివాస్, భద్రారెడ్డి, పూర్వవిద్యార్థులు వల్లపు నరేష్, భూతం నాగయ్య, రామ్మూర్తి, కరుణాకర్, రేణుకుమార్, స్వామి వెంకటేశ్వర్లు, మమత, శ్రీలత, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ప్రశాంత్

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండగడుపుల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా తడకమల్ల మహేష్, మల్లెపాక సైదులు, ప్రధాన కార్యదర్శిగా బంగారి మనోజ్, కోశాధికారిగా మల్లెపాక అజిత్, సహాయ కార్యదర్శిగా మరికంటి హరేంద్ర, గేమ్స్ సెక్రటరీగా బొంకురి సాయి తేజ, సాంస్కృతిక కార్యదర్శులుగా కత్తుల నరేందర్, పాల్వాయి సందీప్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలని ధర్నా



మద్దిరాలలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు

మద్దిరాల : మండల కేంద్రంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు ఆదివారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా వాటిని పంపిణీ చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఇళ్లను పంపిణీ చేయాలని, లేదంటే ఆక్రమించుకుంటామని అన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విలియం కేరి జయంతి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న క్రైస్తవులు

సూర్యాపేట : సమాజంలోని దురాచారాలను నిర్మూలించేందుకు కృషి చేసిన గొప్ప దైవజనులు డాక్టర్ విలియం కేరి అని బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. ఆదివారం శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్‌లో విలియం కేరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విలియం కేరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జలగం జేమ్స్, ఇంజమూరి గాబ్రియేల్, జాటోత్ డేవిడ్ రాజు, కొర్నెలి పాల్, అపోలో పాల్గొన్నారు.

వర్షాలతో భారీ నష్టం



జాజిరెడ్డిగూడెంలో నీట మునిగిన వరిపొలాలు

అర్వపల్లి : భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వరి పంటలకు నష్టం వాటిల్లింది. జాజిరెడ్డిగూడెంలో 50ఎకరాలకు పైగా వరిపంటలు నీట మునిగాయి. కొన్ని గ్రామాల్లో వరిపొలాల నందు ఇసుక మేట వేసింది. జాజిరెడ్డిగూడెంతోపాటు వివిధ గ్రామాల్లో వర్షానికి నాలుగు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కోడూరు వద్ద రహదారిపై వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులవుతున్నాయి. అర్వపల్లిలో కేజీబీవీ ఇంకా వరద నీటిలోనే ఉంది.

కాల్వలు సరిగాలేక.. నీరు సాఫీగా వెళ్లక

- వర్షాలకు అర్వపల్లిలో సూర్యాపేట–జనగామ హైవేపై ప్రవహిస్తున్న వరద
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ హైవేపై వర్షపు నీరు నిలుస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైవే విస్తరణ సమయంలో నిర్మించిన వరద కాలువలు సరైన నిర్వహణ లేక పూడిపోయాయి. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు రోడ్డుపైకి చేరి, రహదారి చెరువును తలపిస్తోంది. ఈ హైవే విస్తరణలో భాగంగా అర్వపల్లి, తిరుమలగిరి, రామన్నగూడెం ప్రాంతాలలో ప్రత్యేకంగా వరద కాలువలను ఏర్పాటు చేసి, వాటిపై మీడియన్‌లు, రెయిలింగ్‌లు నిర్మించారు. కానీ అప్పటి నుంచి వాటిని పట్టించుకోకపోవడంతో ఈ కాలువలు పూర్తిగా మట్టి, వ్యర్థాలతో పూడిపోయాయి. దీంతో వర్షం వచ్చినప్పుడు నీరు వెళ్లేందుకు మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోతోంది. గత 15 రోజుల్లో మూడుసార్లు భారీ వర్షాలు కురవడంతో ఈ మూడు ప్రాంతాల్లోని రహదారి పూర్తిగా నీట మునిగి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన జిల్లా అధికారులు నాలుగు రోజుల కిందట అర్వపల్లి ప్రాంతాన్ని సందర్శించారు. కాలువలను వెంటనే మరమ్మతు చేయించి, పూడిక తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా హైవే అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని, వరద కాలువలను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలువలు బాగుచేస్తేనే వర్షపు నీరు సాఫీగా వెళ్తుందని, రహదారిపై నీరు నిలవకుండా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.



అర్వపల్లిలో హైవే వెంట ధ్వంసమైన వరద నీటి కాలువ



అర్వపల్లిలో హైస్కూల్ సమీపాన..



అర్వపల్లిలో హైవేపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

వరద కాలువలు పూడిపోయాయి..



అర్వపల్లిలో పోలీస్‌స్టేషన్ సమీపం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు సూర్యాపేట–జనగామ రహదారి విస్తరణ సమయంలో రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన కాలువలు ధ్వంసమయ్యాయి. దీంతో వర్షపు నీరు మొత్తం రోడ్డుపై పారుతోంది. ఈ కాలువల్లో పూడిక తొలగించి, మరమ్మతులు చేయించి వర్షపు నీరు సజావుగా వెళ్లేలా చూడాలి.

– ఈదురు వీరపాపయ్య, అర్వపల్లి

పూర్వవిద్యార్థుల చేయూత

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన రామిడి లక్ష్మారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడు ఆస్పత్రుల్లో వైద్యఖర్చుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997–98 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి మిత్రుడికి ఆర్థికసాయం అందజేసేందుకు ముందుకువచ్చారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు ఆదివారం రూ. 50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, ఐతరాజు సాగర్, బైరెడ్డి మట్టారెడ్డి, దండెంపల్లి భాస్కర్‌గౌడ్, షేక్ ఇమాం పాష, గుడిపూడి నరేష్, షేక్ జానిపాష, రాచూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు